ప్రజల ఆరోగ్య భద్రతకు సురక్ష


చంద్రగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ప్రజాప్రతినిధులు


తెల్లదేవరపల్లిలో వైద్యపరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

చంద్రగూడెం(మైలవరం): ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం చంద్రగూడెం ఆర్‌సీఎం పాఠశాల ప్రాంగణంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ధనికులతో సమానంగా కార్పొరేట్ వైద్యం అందించాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముందుగా ఆరోగ్య శిబిరంలో హెల్ప్‌డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్లను పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, వైద్యసిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జి.కొండూరు: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా కుంటముక్కలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావుతో కలిసి ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి కుమారి కెనడీ, పీఏసీఎస్ చైర్మెన్ పాడిబండ్ల మధు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పామర్తి వెంకటనారాయణ పాల్గొన్నారు.

638 మందికి వైద్య సేవలు

పెద్దకొమిర (గంపలగూడెం): మండలంలోని పెద్దకొమిరలో గురువారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాన్ని సర్పంచ్ వేముల కస్తూరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో వైద్యులు కె.సురేష్, ఎ.శౌభ్రియ, భానుతేజ, వాసవి రోగులను పరీక్షించారు. 638 మంది వివిధ రకాల వైద్య సేవలను పొందారు. వీరికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఎంపీడీఓ పిచ్చిరెడ్డి, ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు, కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్న రామిరెడ్డి, మండవపు వెంకటేశ్వరరావు,అనుమోలు కృష్ణారావు, బరింకెల అంజయ్య పాల్గొన్నారు.

పెద్దకొమిర(గంపలగూడెం): గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తగిన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి తెలిపారు. గంపలగూడెం మండలం పెద్దకొమిర ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో భాగంగా పోషకాహార స్టాల్‌ను ప్రదర్శించారు. తక్కువ ఖర్చుతో కూడి ఎక్కువ పోషకాహారాలు ఉన్న ఆహార పదార్థాలను తయారు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపారు. 40 రకాల ఆహార పదార్థాలను స్టాల్లో ప్రదర్శించారు. పెద్దకొమిర, అమ్మిరెడ్డిగూడెంకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని మూలపాడులో జరిగిన మెడికల్ క్యాంపును జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి క్యాంపును ప్రారంభించారు. పలువురు వైద్యులు రోగుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. సర్పంచి చింతల భూలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ మనోజ్, పంచాయతీ కార్యదర్శి పోసాని అనిల్, సీనియర్ నాయకులు రాంబాబు, పోతురాజు పాల్గొన్నారు.

కొండపల్లి మునిసిపాల్టీ ఇబ్రహీంపట్నం జెడ్పీ పాఠశాలలోని వైద్యశిబిరంలో పీఏసీఎస్ చైర్మన్ మునగాల సాంబశివారెడ్డి, లంకే అంకమోహనరావు, దుర్గగుడి కమిటీ సభ్యుడు చింతా శ్రీనివాసరావు, తదితరులు రోగులకు కిట్లు అందజేశారు.

వామకుంట్ల(తిరువూరురూరల్): మండలంలోని వామకుంట్లలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే రక్షణనిధి ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్యసేవలు

తెల్లదేవరపల్లి(విస్సన్నపేట): ప్రజల చెంతకే వైద్యసేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. తెల్లదేవరపల్లి సచివాలయం పరిధిలో స్థానిక ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ రాయల నాగరాణి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, సొసైటీ అధ్యక్షుడు గంటల నాగాచారి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివబాజీ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: మండలంలోని తుక్కులూరులో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పరిశీలించారు. శిబిరంలో 408 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ దయాల ఆశ, ఎంపీడీవో వీఏ విజయ్‌కుమార్, సర్పంచి తొమ్మండ్రు బుజ్జి, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు రకాల వైద్య సేవలు అందిజేస్తున్నారని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చనుబండ 2 సచివాలయం (సూరంపాలెం) గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, వైఎస్సార్ సీపీ నాయకులు మోరంపూడి నాగేశ్వరరావు,రామకృష్ణ పాల్గొన్నారు

నూజివీడు(ఆగిరిపల్లి): వట్టిగుడిపాడులో గురువారం ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు ప్రారంభించారు. శిబిరంలో 460 మందికి పరీక్షలు చేశారు. సర్పంచి యలమర్తి కిరణ్మయి, సగ్గూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మంజులాదేవి, మండల ప్రత్యేకాధికారి వెంకటరత్నం, ఎంపీడీవో పి.శంకరరావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీటీసీ వనమా ఏసు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం కానుమోలులో 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వీరవల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి నేతృత్వంలోని వైద్యుల బృందం గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, రక్తపోటు, మధుమేహం, గైనకాలజీ, అప్తాలజీ, దంత సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.


ముచ్చినపల్లిలో చిరు ధాన్యాల స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్


వామకుంట్లలో..

ప్రజారోగ్యానికి పెద్దపీట

రెడ్డిగూడెం: ఏపీ సమగ్రాభివృద్ధి, సంక్షేమంతో పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని ముచ్చినపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మెడికల్ క్యాంపును ఆయన గురువారం పరిశీలించారు. రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, శ్రీరామపురం సొసైటీ అధ్యక్షుడు నాదెళ్ల చెన్నా కేశవరరావు, ముచ్చనపల్లి, శ్రీరామపురం సర్పంచులు దేవళ్ల జమలయ్య, అట్లూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గద్దల మారయ్య, ఎంపీడీఓ విష్ణుప్రసాద్, డాక్టర్ సందేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మిట్టగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

నూజివీడు: మండలంలోని మిట్టగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.ఎ. విజయ్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు జరగనున్న వైద్య శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులతో పాటు స్పెషలిస్టు డాక్టర్లు వైద్య సేవలందిస్తారన్నారు.

సురక్షతో పేదల ఆరోగ్యం పదిలం

ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజల ఆరోగ్యం పదిలం అని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో డెప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డి.ఆశ అధ్యక్షతన గురువారం లోపూడి సచివాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్ కుమార్, ప్రవీణ్, చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎడ్విన్ రాజ్ 309 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం నూజివీడుకు రిఫర్ చేశారు. 20 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా 17 మందికి కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, ఎంపీపీ కృష్ణ కుమారి, వైస్ ఎంపీపీ రాజానాయన, సర్పంచ్ పేరం కృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పెద్ద కొమిరలోని వైద్యశిబిరంలో రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది


తుక్కులూరులో వైద్యశిబిరాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్


కుంటముక్కలలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ


ఇబ్రహీంపట్నంలో వైద్య కిట్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వైద్య శిబిరంలో మందుల కిట్‌ను అందజేస్తున్న జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, అధికారులు

క్లుప్తంగా

వృద్ధురాలికి ట్రై సైకిల్ అందజేత



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండలో ఇటీవల కాలు విరిగిన వృద్ధురాలు కొమ్మూరి సుబ్బమ్మకు గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యాన గురువారం ట్రై సైకిల్ అందజేశారు. ఆమె తన పరిస్థితిని గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషాకు వివరించి సాయం చేయాలని అభ్యర్థించింది. స్పందించిన పాస్టర్ ఎలీషా ట్రై సైకిల్ కొనుగోలు చేసి ఆమెకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మానవ సేవే మాధవసేవగా భావించి సాయం చేసినట్లు ఎలీషా తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రమేష్, రాజేశ్వరి, శ్రీను, మట్టా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజన పెంపొందించాలి



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో సృజనాత్మక భావాలు పెంపొందించాలని జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ అన్నారు. మండలంలోని కేతనకొండ (కాచవరం) ఎంపీపీ పాఠశాలను గురువారం ఆకస్మికంగా ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు, పాఠశాల ఆవరణ, రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులు వివిధ సందర్భాల్లో కిచెన్ గార్డెన్‌లో నాటిన కూరగాయ మొక్కలు చూశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఎంఈవో సీహెచ్ పుష్పలత, హెచ్‌ఎం నాగమల్లీశ్వరి, ఉపాధ్యాయులు ఇర్ఫాన్‌పాషా, అనూరాధ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షపై అవగాహన

తిరువూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సచివాలయ సిబ్బంది కృషి చేయాలని తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరి బాయి కోరారు. తిరువూరు పట్టణంలోని 4, 5, 6, 7, 8 సచివాలయాల్లో సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మైలవరం: ఘోరీల దిబ్బ సెంటర్ వద్ద వేముల గంగరాజు అనారోగ్య కారణాలతో గురువారం మరణించాడు. మైలవరం పంచాయతీ సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మృతదేహాన్ని సందర్శించి, వారి కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ కోటేశ్వరరావు, వేముల దుర్గారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నూజివీడు: వెంకటాయపాలెంలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ ఆలయ నిర్మాణానికి నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య గురువారం రూ.54,600 విరాళాన్ని అందజేశారు. గ్రామానికి వెళ్లి ఆలయ కమిటీ సభ్యులకు ఈ మొత్తాన్ని అందించారు. కార్యక్రమంలో పసుపులేటి జగన్‌మోహన్‌రావు, పూజారి పాండురంగారావు, గోపాలకృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

మైలవరం: ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థుల కోసం నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా ఉపకార వేతనాలు అందిస్తారని డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ, హెల్త్ డిస్ట్రిక్ట్ 316డి లయన్ కామినేని అచ్యుతబాబు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉపకార వేతనాలపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. అచ్యుతబాబు మాట్లాడుతూ విద్యార్థులను విద్యావంతులు చేయడానికి ఉపకార వేతనాలు అందిస్తున్నారన్నారు. విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్స్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ సూరపనేని వెంకట రత్నం మాట్లాడుతూ 1989 నుంచి పేద విద్యార్థినీ విద్యార్థుల కోసం అమెరికాలోని చికాగో రాష్ట్రంలో స్థిరపడిన డాక్టర్ రత్నం చిట్లూరి మరికొందరు ప్రవాస భారతీయుల సహకారంతో స్కాలర్‌షిప్స్ అందజేస్తారన్నారు. మొట్టమొదట పది మందితో మొదలై నేడు రెండు వేల మందికిపైగా స్కాలర్‌షిప్స్ అందజేస్తారన్నారు. విజయవాడ చాప్టర్ నుంచి 2022-23 విద్యాసంవత్సరానికి 1100మందికి పైగా అందజేశామన్నారు. అందులో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని 87 మంది రూ.22.75లక్షలు అందుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.శివహరిప్రసాద్, గూడూరు నాగిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మళ్లీ 'జగనే రావాలి- జగనే కావాలి' విజయవంతం చేయండి

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: ఈ నెల 11నుంచి ప్రారంభం కానున్న మళ్లీ జగనే రావాలి - మళ్లీ జగనే కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ క్యాడర్ కృషి చేయాలని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి కోరారు. నియోజకవర్గ కార్యాలయంలో సచివాలయ జేఏసీ కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ కన్వీనర్లతో గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, గడప గడపకు మన ప్రభుత్వం, నాడు-నేడు తదితర కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో చేసిన అభివృద్ధి తదితర వివరాలను ప్రజలకు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. తిరువూరు ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు, గంపలగూడెం, ఏ కొండూరు, విస్సన్నపేట మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, జేఏసీ కన్వీనర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లా పంచాయతీ అధికారి గాంధీ

భవానీపురం(విజయవాడపశ్చిమ): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) గాంధీ అన్నారు. రూరల్ మండలం గొల్లపూడిలోని దళితవాడలో ఆయన డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) శ్రీనివాస్‌తో కలిసి గురువారం శానిటేషన్‌ను పర్యవేక్షించారు. పలు వీధుల్లో పర్యటించి రోడ్డు పక్కన ఉన్న వ్యర్థాలు, కొట్టేసిన చెట్టు కొమ్మలు ఉండటాన్ని గమనించి వెంటనే శుభ్రం చేయాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. కొందరు మహిళలు చెత్తను రోడ్డు పక్కన, సైడు కాలువల్లో పడేస్తుండటం చూసి మందలించారు. డీపీఓ గాంధీ మాట్లాడుతూ ఇంట్లోని చెత్తను వేసుకునేందుకు పంచాయతీ కార్యాలయం మూడు రకాల డస్ట్‌బిన్లను అందజేసిందని, వాటిల్లో వేసిన చెత్తను బాస్కెట్ కలెక్షన్ కోసం వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం తప్పకుండా డ్రై డే పాటించాలని చెప్పారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలకు సహకరించాలని కోరారు.


ఇంట్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని సూచిస్తున్న గాంధీ

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నూజివీడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఆరేపల్లి శిరీష అధ్యక్షతన శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.ఎ. విజయ్‌కుమార్ తెలిపారు. సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించడంతో పాటు సమస్యలపై చర్చిస్తారన్నారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, అధికారులు హాజరుకావాలన్నారు.

నేడు ఉద్యాన అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

గంపలగూడెం: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అనుముల్లంక, కనుమూరులో అధికారుల క్షేత్రస్థాయి పర్యటన నిర్వహిస్తున్నట్లు ఉద్యాన వన అధికారి సోహెల్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా లాం ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త టి.విజయలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి బాలాజీకుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ ప్రసన్న రాణిస్వామి, ఎంపీడీఓ లక్ష్మీకుమారి తదితరులు


గానుగపాడులో ఉపాధ్యాయులకు సన్మానం

మైలవరం: విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి స్వామి తెలిపారు. మైలవరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలోని సమావేశ హాల్లో గురువారం మండల పరిషత్, విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి బాలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రసన్నరాణిస్వామి మాట్లాడుతూ విద్యార్థులను విద్యావంతులు చేసి సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు. ఎంపీడీఓ లక్ష్మీకుమారి మాట్లాడుతూ గురువుకు మించిన దైవం లేదన్నారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ఉపాధ్యాయులు జి.శివపార్వతి, ఆర్.వి.రామకృష్ణారావు, జి.అరుణకుమారిలను శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పి.గోపాల్, కోటేశ్వరరావు, వసరామ్, సురేష్, వసంతరావు, రవిబాబు పాల్గొన్నారు.

గానుగపాడు(తిరువూరురూరల్): గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

ముసునూరు: చెక్కపల్లి హైస్కూల్‌ను ఎంఈఓ బీవీ సుబ్బారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల వినియోగంపై సమగ్ర పరిశీలన చేశారు. విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించి, క్రమశిక్షణ, కఠోర దీక్షతో ఉన్నత విద్యాభ్యాసం చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎస్ఎంసీ చైర్మన్ సీహెచ్ రాటాలుతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోండి

ఆంజనేయపురం(తిరువూరురూరల్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని ఆంజనేయపురం సర్పంచి మామిడి కుటుంబరావు కోరారు. గ్రామంలో గురువారం ఎన్ఆర్‌ఈజీఎస్ గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు కూలీలకు ఉపాధి కల్పించే పనులను సజావుగా చేయాలని అధికారులను కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి పనులపై చర్చించి తీర్మానించారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎంపీటీసీ కోటేశ్వరి, ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వ హంగులతో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి

రూ.20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన ప్రారంభోత్సవం

ముసునూరు: సకల సౌకర్యాలు, సమగ్రాభివృద్ధితో ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్ది, ప్రజలకు మరిన్ని సత్వర వైద్య సేవలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ డి.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యాన లోపూడిలో నూతన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.20.80 లక్షల నిధులతో అధునాతన వెల్‌నెస్ సెంటర్ భవనం, రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ. 21.8 లక్షలతో రైతు భరోసా కేంద్రం జగనన్న పాలవెల్లువ, డిజిటల్ లైబ్రరీ, ఎలక్ట్రానిక్ కాటా, మంచినీటి ట్యాంక్, డ్రైనేజీలు, సీసీ రహదారులు నిర్మితమై మారుమూల గ్రామం లోపూడి నేడు సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా మారిందన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ దయాల ఆశ, ఎంపీపీ ఆర్ కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ రాజానాయన, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, సర్పంచ్ పేరం కృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, ఎంపీడీఓ జి.రాణి, తహసీల్దార్ డి.సుధ తదితరులు పాల్గొన్నారు.